# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు 'ఎస్.ఐ.ఆర్' శ్రీకారం






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 26 జూన్ 2026 పేజీలు : 8


## పూడికతీత ముసుగులో

# అక్రమ మొర్రం తవ్వకాలు

## చోద్యం చూస్తున్న అధికారులు





అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో మొర్రం తవ్వకాలు విచ్చలవిడి జరుగు తున్నాయి. అధికారుల నిర్ల క్ష్యం అసమర్థత వల్ల అక్రమా ర్కులు ఎక్కడపడితే అక్కడ మొర్రం తవ్వుతూ బొందల గడ్డలగా మారుస్తున్నారు. చివరికి చెరువులను సైతం వదలడం లేదు. ఇచ్చోడ మండల కేంద్ర సమీపంలో ఉన్న ఎల్ల మ్మ కుంట చెరువులో పూడిక తీత ముసుగులో మొరం త వ్వేస్తున్నారు. మట్టిని పక్కకు నెట్టి లోపల ఉన్న మొర్రంను తవ్వుకుంటూ విచ్చలవిడిగా విక్రయించుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళుగప్పి అక్రమార్కులు విచ్చల విడిగాత వ్వేస్తున్నారు. విశాలమైన చెరువును బొందల గడ్డగా మా రుస్తున్నారు.



# 99 రోజుల కార్యాచరణలో ప్రజల సమస్యల పరిష్కారంపై డాక్యుమెంటేషన్ చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, నాలుగు రకాల చెత్త నిర్వహణతో పాటు వ్యర్థాల నుంచి ఉపయోగకర వస్తువుల తయారీకి చర్యలు చేపట్టాలని సూచించారు.

# పూడికతీత ముసుగులో అక్రమ మొర్రం తవ్వకాలు

**చోద్యం చూస్తున్న అధికారులు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో మొర్రం తవ్వకాలు విచ్చలవిడి జరుగుతున్నాయి. అధికారుల నిర్ల క్ష్యం అసమర్థత వల్ల అక్రమా ర్కులు ఎక్కడపడితే అక్కడ మొర్రం తవ్వుతూ బొందల గడ్డలగా మారుస్తున్నారు. చివరికి చెరువులను సైతం వదలడం లేదు. ఇచ్చోడ మండల కేంద్ర సమీపంలో ఉన్న ఎల్ల మ్మ కుంట చెరువులో పూడిక తీత ముసుగులో మొరం త వ్వేస్తున్నారు. మట్టిని పక్కకు నెట్టి లోపల ఉన్న మొర్రంను తవ్వుకుంటూ విచ్చలవిడిగా విక్రయించుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళుగప్పి అక్రమార్కులు విచ్చల విడిగాత వ్వేస్తున్నారు. విశాలమైన చెరువును బొందల గడ్డగా మా రుస్తున్నారు. బయట మార్కె ట్లో మొర్రంకు అధిక ధరలు ఉండడం వల్ల దొంగ చాటున ఎలాంటి అనుమతులు తీసు కోకుండా అక్రమార్కులు మొ ర్రంను జెసిబిలు, ఎక్స్ కవేటర్ లతో బహిరంగంగా తవ్వుతూ విక్రయించుకుంటున్నారు. ఇచ్చోడ మండల కేంద్రా నికి ఉన్న ఏకైక చెరువును నాశనం పట్టిస్తున్నారు. ఇటువ్య వసాయ (ఇరిగేషన్) అధికారులు కానీ, అటు రెవెన్యూ అధి కారులు కానీ, కనీసం మైనింగ్ అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకపోవడం చర్చనీ యాంశంగా మారింది. మొర్రం తవ్వకాలకు అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసు కోవాల్సి ఉంటుంది. అయినప్పటికీ కొందరు గుత్తేదారులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొర్రం తవ్వకాలు జరుపుతూ బహిరంగంగా విక్రయించుకుంటున్నారు. ఈ అక్రమార్కులకు కొందరు రాజకీయ నాయకుల అండ దండలు అందించడం వల్ల విచ్చలవిడిగా మొర్రం తవ్వకా లకు ఎగబడుతున్నారు. అధి కారులకు ఈ విషయం తెలిసి నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందులో అధికారులకు కూడా వాటాలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ మొర్రం



తరలిస్తూ లక్షలాది రూపాయలను గుత్తే దారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వాని కి ఎలాంటి రాయల్టీలు మాత్రం చెల్లిం చకుండానే విచ్చల విడిగా మొర్రం తవ్వకాలు జ రుపు తూ విక్రయించుకుం టున్నారు. గతంలో ఇచ్చోడ మండల కేంద్రంలో ఉన్న బోడ గుట్ట వద్ద కూడా ఇలాగే మొర్రం త వ్వుతూ ఆ గుట్టను పూర్తిగా కరిగించారు. ఆగుట్టను తవ్వి ప్రకృతి అందాలు చెడ గొట్టారు. దీనిపై ఈ గుట్ట వ్యకాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్ల డంతో అక్కడ నిలిపివేశారు. తిరిగి ఈ గుత్తేం రుల కన్ను ఎల్లమ్మ కుంట చెరువు పై పడింది. ఎల్లమ్మ కుంట చెరువును పూర్తిగా తవ్వుతూ బొందల గడ్డగా మారుస్తున్నారు. చెరువులో మట్టి పూడుకుపోయిందని, ఆ మట్టిని తరలిస్తు న్నామని భూ కాయిస్తూ మట్టిని పక్కన పెట్టి మొర్రం తవ్వ కాలు జరుపుతూ విక్రయిం చుకుంటున్నారు. గతంలో ఇదే చెరువులో మొర్రం తవ్వకాలు జరపడం వల్ల స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేయడంతో కొంతకాలం నిలిపివేశారు. మళ్లీ తిరిగి యధావిధిగా మొర్రం తవ్వకాలు జరు పుతున్నారు. ఏజెన్సీ మండల కేంద్రంలో ఈ అక్రమ ముర్రం తవ్వకాలు పెద్ద ఎత్తున దు మారం రేపుతున్నాయి. ఏజెన్సీ మండల కేంద్రం సమీపంలో ఇచ్చోడ శివారంలో అందులో అసైన్డ్ భూముల్లో ఈ తవ్వకాలు జరపడం చర్చ నీ యాంశముగా మారింది. ఇక నైనా అధికారులు వెంటనే ఎల్లమ్మ కుంట చెరువులో అక్ర మంగా జరుగుతున్న మొర్రం తవ్వకాలను నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గుండెపోటుతో ఇచ్చోడ అగ్ని మాపక అధికారి మృతి



**ఇచ్చోడ, జూన్ 25, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండల కేంద్రంలో అగ్నిమాపక అధికారి ఎండీ షఫీ గుండె పోటుతో మృతి చెందారు. ఎప్పటి మాదిరిగానే ఇచ్చోడ ఫైర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలోనే ఎం డి షఫీ గుండె పోటుతో అక్కడే కుప్పకూలి మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న జిల్లా అగ్ని మాపక అధికారి వెంటనే ఇచ్చోడ అగ్ని మాపక కార్యాలయానికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎండి షఫీ మృత దేహాన్ని స్వగ్రామం నిజామాబాద్ జిల్లా బోధన్‌కు తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.

## కుప్టి గ్రామంలో వరుసగా ఆవుల మృతి: ఆందోళనలో గ్రామస్థులు

**--పది రోజుల్లోనే 5 ఆవులు మరణం**

**--రంగంలోకి దిగనున్న వెటర్నరీ వైద్యుల బృందం**



**నేరడిగొండ, జూన్ 25 (ప్రజా జ్యోతి):**మండలంలోని కుప్టి గ్రామంలో వరుసగా పశువులు మృత్యువాత పడుతుండడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గత కొన్ని రోజులుగా గ్రామంలో వరుసగా ఆవులు చనిపోతున్నాయి. ఇప్పటివరకు ఐదు ఆవులు మృతి చెందడంతో పశుగ్రాసకులు, గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అసలు ఈ మరణాలకు గల కారణం ఏమిటో అర్థం కాక గ్రామస్థులు తలలు పట్టుకుంటు న్నారు. గ్రామంలో ఏదైనా ప్రమాదకరమైన అంటువ్యాధి ప్రబలిందా? లేక కలుషితమైన నీరు, మేత కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. తక్షణమే వెటర్నరీ వైద్యుల బృందం గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి మరణాలకు గలఅసలు కారణాలను వెల్లడించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**పరిశీలిస్తాం: మండల వెటర్నరీ అధికారి డా. జీవన్**

ఈ విషయాన్ని గ్రామ ప్రజలు 'ప్రజా జ్యోతి' ప్రతినిధి దృష్టికి తీసుకురాగా, ప్రతినిధి వెంటనే మండల వెటర్నరీ అధికారి డాక్టర్ రాథోడ్ జీవన్ సరసన ప్రస్తావించారు. దీనిపై డాక్టర్ జీవన్ స్పందిస్తూ... ప్రస్తుతం మండలంలో పశువులకు ఎలాంటి అంటువ్యాధులు సోకినట్లు ఆనవాళ్లు లేవని ప్రాథమికంగా తెలిపారు. ఆవులు ఏదైనా కలుషిత నీరు తాగడం వల్ల గానీ, లేదా విషపూరిత పదార్థాలు (మేత) తిని ఉండడం వల్ల గానీ మరణించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. త్వరలోనే కుప్టి గ్రామాన్ని సందర్శించి మిగతా పశువులను నిశితంగా పరిశీలిస్తామని, తగిన జాగ్రత్తలు చెప్తామని డాక్టర్ జీవన్ హామీ ఇచ్చారు.

# కల్తీ బీర్ల దందా..?

## పొన్కల్ లో కల్తీ బీర్ల కలకలం ప్రాణాలతో చెలగాటం..! ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మీ తనిఖీలు ఎక్కడ?

## కల్తీ బీర్ల గురించి అడిగితే బాధ్యత మాది కాదంటున్న యజమాన్యం






**మామడ జూన్ 26 ( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలోని శ్రీ తిరుమల వైన్స్ ఇప్పుడు అక్రమాలకు అడ్డాగా మారింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, మద్యం ప్రియుల జేబులు కత్తరిస్తూ.. వారి ప్రాణాలతో చెలగాటమాడుతోంది. బుధవారం మధ్యానం వెలుగు చూసిన 'కింగ్‌ఫిషర్' కల్తీ ఉదంతం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.గతంలో అనేకమార్లు ఇలాంటి కల్తీ బీర్లు రావడాని మద్యం ప్రియులు గ్రహించి వైన్స్ నిర్వహణకు తెలియజేశారు , అయినప్పటికీని నిమ్మకు నీరెత్తినట్టుగా ఇష్ట రాజ్యాంగా కల్తీ బీర్ల అమ్మకం జోరుగా సాగుతోంది. సామాన్యుడు రక్తం ధారపోసి సంపాదించిన డబ్బుతో మద్యం కొంటే, మీరు విషాన్ని విక్రయిస్తారా? అని స్థానికులు నిలదీస్తున్నారు.ఈ అక్రమంపై వివరణ జరిపించాలని మద్యం ప్రియులు కోరుకుంటున్నారు. వైన్స్ నిర్వాహకులను అడిగితే“మాకేం సంబంధం లేదు.. ఏం చేసుకుంటావో చేసుకో” అనే ధోరణిలో దురుసుగా ప్రవర్తించారు. అంటే, వెనుక ఏవరో రాజకీయ పెద్దల హస్తం ఉందనే ధీమాతోనే ఈ లిక్కర్ మాఫియా' రెచ్చిపోతోందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కుంభకర్ణ నిద్రలో ఎక్సైజ్ శాఖ!**

అధికారులు స్పందిస్తారా లేక ప్రజల ప్రాణాలు పోతే గాని స్పందించరా వేచి చూడాలి. అనే ధోరణిలో ఎక్సైజ్ అధికారులు ఉన్నట్లుగా స్పష్టమౌతుంది. కనీసం మాసవారాలు కానీ తనిఖీలు జరగడం లేదు .ఇలాంటి తనిఖీలు జరగకపోవడంతోనే ఇలా మందు మాఫియా రెచ్చిపోవడం జరుగుతుంది. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక బృందంతో జిల్లాలోని అన్ని వైన్ షాపులలో తనిఖీలు నిర్వహించి కల్తీ మందును సీజ్ చేయవలసిందిగా మందు ప్రజలు కోరుకుంటున్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు 'ఎస్.ఐ.ఆర్' శ్రీకారం

## జూలై 24 వరకు ఇంటింటికీ బూత్ స్థాయి అధికారులు

## అపోహలు నమ్మొద్దు.. నిజమైన ఓటర్ల పేర్లు తొలగించం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి)** ఓటర్ల జాబితాలో లోపాలను సవరించి, పారదర్శకమైన జా బితాను రూపొందించేందుకు తెలంగాణ వ్యాప్తంగా 'ఎస్. ఐ.ఆర్' ప్రక్రియ గురువారం నుండి అధికారికంగా ప్రారంభ మైంది. ఈ ప్రత్యేక ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ) నేరుగా ఓటర్ల ఇళ్లకు వస్తారు. ఇందులో స్వయంగా ఓటు వివరాలు సరి చూసుకున్న జిల్లా కలెక్టర్ ఈ ప్రచారంలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ స్వయంగా తన ఓటు వివరాలను పరిశీలించుకు న్నారు. బి.ఎల్.ఓ కలెక్టర్‌ని వాసానికి రాగా ఆయన రీప్రిం టెడ్ ఎనిమరేషన్ ఫామ్ ద్వారా తన ఓటు వివరాలను క్షుణ్ణంగా సరిచూసుకున్నారు. గతం లో 2002 ఓటర్ జాబితా ప్ర కారం ఉన్న తన వివరాలను నమోదు చేసి, ఒక స్పష్టమైన ఫోటోను జతపరిచి బి.ఎల్.ఓ కు అందజేశారు. కలెక్టర్ తన పాత జ్ఞాపకాలను పంచు కుం టూ"ప్రస్తుతం నా ఓటు ఆది లాబాద్‌లోనే ఉన్నప్పటికీ, 20 02 నాటికి ఇక్కడ లేదు. అప్పట్లో మా తండ్రి ఓటు బీహార్ లోని అరరియా జిల్లా, ఫార్బిస్ గంజ్ నియోజకవర్గంలో ఉండేదని, గతంలోనే దానికి సంబంధించిన మ్యాపింగ్ ప్ర క్రియ పూర్తి చేసినందున ఇ ప్పుడు అదే వివరాలను ఫా మ్ లో నింపి బి.ఎల్.ఓకు అం దజేశానని అన్నారు. ఆ వివరాలను బి.ఎల్.ఓ వెంటనే 'బి.ఎల్.ఓ యాప్'లో వెరిఫై చేసి సబ్మిట్ చేశారు."ప్రస్తుతం సాగుతున్న ఈ ఎనిమరేషన్ ప్రక్రియ గురు వారం నుండి జూలై 24వ తేదీ వరకు నిరంతరాయంగా కొన సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఓట ర్లలో ఉన్న కొన్ని అపోహల పై ఆయన క్లారిటీ ఇచ్చారు. త మ తల్లిదండ్రుల ఓట్లు వేరేరా ష్ట్రాల్లోనో లేదా ఇతర జిల్లా ల్లోనో ఉన్నాయని చెబితే, ఇక్కడున్న తమ ఓటు ఎక్కడ కట్ అయిపోతుందోనని కొందరు భయపడుతు



న్నారని, అలాంటి అపోహలను అస్స లు నమ్మవద్దని ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన, నిజమైన ఓటర్ల ఓట్లు ఎట్టిపరిస్థితుల్లో నూ తొలగించబడవని స్పష్టం చేశారు.

### జూలై 31న 'డ్రాఫ్ట్ రో ల్' విడుదల

ఈ ఎనిమరేషన్ ఫామ్స్ సమ ర్పించిన తర్వాత జూలై 31న 'డ్రాఫ్ట్ రోల్' (ముసాయిదా ఓ టర్ల జాబితా) ప్రచురించ బ డుతుందని కలెక్టర్ తెలిపారు. అందులో 2002 డేటాబేస్ ప్ర కారం వివరాలు నింపి ఇచ్చిన వారందరి ఓట్ల వివరాలు ఉం టాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓట్ల తొలగింపు పై వస్తున్న వదంతులను ఎ వరూ నమ్మవద్దని కోరారు. నిజమైన ఓటర్లందరూ తప్ప కుండా ఈ ఎనిమరేషన్ ఫామ్‌ను నింపి, అందులో తమ వివరాలతో పాటు తల్లిదండ్రులు, తాతయ్య, నానమ్మ లేదా గార్డియన్ల ఓట్ల వివరాలను నమోదు చేయాలని సూచించారు. నింపిన ఫామ్‌లలో ఒక కాపీ ఓటర్ వద్ద భద్రంగా ఉంటుందని, మరొకటి బి. ఎల్. ఓకు ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, అధి కారులు తదితరులు పాల్గొ న్నారు.

# భువనగిరి బీసీ సభతో రెండు తెలుగు రాష్ట్రాల బీసీ సంఘాలు ఏకం కావాలి

**జాతీయ, ప్రాంతీయ బీసీ నాయకులందరూ సంఘటితంగా పోరాడాలి**

**బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పేరం అలేఖ్య**

**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** జులై 5న భువనగిరిలో జరగనున్న "బీసీ రాజ్యాధికార సమర భేరి" సభను విజయవంతం చేయడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జాతీయ, ప్రాంతీయ బీసీ సంఘాల నాయకులు ఏకం కావాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దశాబ్దాలుగా బీసీ సమస్యలపై ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ ప్రజల్లో ఆశించిన స్థాయిలో చైతన్యం, స్పందన కనిపించడం లేదన్నారు. బీసీ ఉద్యమాల పట్ల ప్రజల్లో ఇప్పటికీ అనుమానాలు, అవగాహన లోపం, నాయకత్వంపై సందేహాలు కొనసాగుతున్నాయని అన్నారు. జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు తమ సభలకు ప్రజలను సమీకరించేందుకు డబ్బులు, వాహన సదుపాయాలు, భోజన ఏర్పాట్లు వంటి ప్రలోభాలను ఉపయోగించడం వల్ల ప్రజలు తమ సమస్యలపై స్వయంగా స్పందించే పరిస్థితి తగ్గిపోతోందని ఆమె విమర్శించారు. మరోవైపు రాష్ట్రంలో కొనసాగుతున్న పలు బీసీ సంఘాలకు గ్రామస్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయిల వరకు బలమైన క్యాడర్ లేకపోవడం కూడా ఉద్యమాలకు ఆటంకంగా మారిందన్నారు. జులై 5న భువనగిరిలో నిర్వహించనున్న "బీసీ రాజ్యాధికార సమర భేరి" సభకు తీన్మార్ మల్లన్న భారీ ఏర్పాట్లు చేస్తున్నారని, ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే రాష్ట్రంలోని అన్ని జాతీయ, ప్రాంతీయ బీసీ సంఘాల నాయకులను ఈ సభకు ఆహ్వానించడం ద్వారా ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ హక్కుల సాధన కోసం విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించడం కంటే సంఘటిత పోరాటం అవసరమని ఆమె స్పష్టం చేశారు. అధికార పార్టీల వద్ద అపారమైన ఆర్థిక వనరులు ఉన్న నేపథ్యంలో బీసీ సంఘాలు ఐక్యంగా పనిచేయడం ద్వారానే లక్ష్యాలను సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ బీసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, విషారధన్ మహారాజ్, చిరంజీవులు, దాసు సురేష్, కోడూరి చంద్రయ్య తదితరులను ప్రత్యేకంగా భువనగిరి సభకు ఆహ్వానించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకురాలు శ్రీమతి కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, మంచిర్యాల జిల్లా కన్వీనర్ శ్రీమతి పోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డోనికుంటను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**ఖానాపూర్ జూన్ 25( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని బొడ్డోని కుంట వద్ద జరగబోయే అభి వృద్ధి పనులకు సంబంధించిన స్థలాన్ని నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడు తూ త్వరలోనే కుంట అభివృద్ధి పనులకు సంబంధించిన స్థలంలో ప్రారంభోత్సవ కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తామన్నారు అనంతరం కుంట సుందరీకరణ పనులు ప్రారంభమవుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఎమ్మార్వో సుజాత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికలో మూడు ఆర్జీలు



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి )**తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీనపీడీసీల్ ) ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక ( సిజిఆర్ఎఫ్) ఖానాపూర్ పాత తాలూకా విద్యుత్ వినియోగదారుల సమావేశం గురువారం కడం అసిస్టెంట్ అడిషనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో చైర్‌పర్సన్ శ్రీమతి చవాన్ జయవంతరావు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో కడం, ఖానాపూర్, దస్తూరాబాద్, పెంబి అనుబంధ సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు పాల్గొని తమ సమస్యలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో మొత్తం మూడు దరఖాస్తులు స్వీకరించబడగా, వాటిని వారం రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరా, బిల్లింగ్, మీటర్లు, కొత్త కనెక్షన్లు తదితర సమస్యల పరిష్కారం కోసం ముందుగా సంబంధిత సెక్షన్ అధికారులను సంప్రదించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా, క్రింది స్థాయి అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారం కాకపోయినా లేదా ఏవైనా ఇబ్బందులు ఎదురైనా, విద్యుత్ వినియోగదారులు నేరుగా ఆన్లైన్ ద్వారా కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరంను ( సి జి ఆర్ ఎఫ్ ) సంప్రదించవచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి జి ఆర్ ఎఫ్ సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి





## -- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

## డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య సంస్థల్లో అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. గురువారం ఆయన మంచిర్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాలిటివ్ కేర్ సెంటర్ మరియు తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌లను ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, స్పెషలిస్ట్ వైద్యులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గర్భిణులు, శిశువులకు అందిస్తున్న వైద్య సేవలు, తీసుకుంటున్న జాగ్రత్తలు, సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని హెల్ప్ డెస్క్ సేవలు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, గర్భిణులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మే నెలలో కేంద్రంలో మొత్తం 342 ప్రసవాలు జరిగాయని, అందులో 137 సాధారణ ప్రసవాలు, 205 సిజేరియన్ ప్రసవాలు నమోదయ్యాయని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు గర్భిణులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, మాతా శిశు సంరక్షణ కార్డులను నమోదు చేసి పంపించాలని, అలాగే హైరిస్క్ గర్భిణుల వివరాలను హెల్ప్ డెస్క్‌కు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. కేంద్రంలో స్త్రీ వైద్య నిపుణులు, శిశు వైద్య నిపుణులు అందిస్తున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా పాలిటివ్ కేర్ సెంటర్‌లో క్యాన్సర్ రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌తో సమీక్షించారు. రోగులకు అందిస్తున్న సేవలను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ నరేందర్ రాథోడ్ అక్కడ అందిస్తున్న సేవలు, పరీక్షల విధానాన్ని పరిశీలించారు. డాక్టర్ సృజన, తెలంగాణ డయాగ్నస్టిక్ మేనేజర్ వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్లతో సమావేశమై వివిధ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రుల నుంచి వచ్చే రక్త నమూనాలు, ఇతర పరీక్షలను పరిశీలించి వాటి ఫలితాలను సంబంధిత రోగులు, వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో అందజేస్తున్న తీరును పరిశీలించారు. డెంగ్యూ నిర్ధారణకు ఉపయోగించే ఎలిసా యంత్రాన్ని కూడా పరిశీలించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా ప్రజలకు ఉచితంగా 72 రకాల వైద్య పరీక్షలు అందిస్తున్నామని, ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వాతి, శ్రీమతి రాజమణి, నర్సింగ్ ఆఫీసర్ సూపరింటెండెంట్, నర్సింగ్ అధికారులు, వైద్య సిబ్బంది, హెల్ప్ డెస్క్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వాలే

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వాలే అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు .ఇందిరా గాంధీ 1975 జూన్ 25న దేశంలో విధించిన అత్యవసర పరిస్థితులకు 51 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ చీకటి రోజులను గుర్తు చేస్తూ నేడు మంచిర్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీని నిర్వహించి అనంతరం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన ప్రదర్శనను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి మాట్లాడుతూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఖూనీ చేసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆరోపించారు. అత్యవసర పరిస్థితులు విధించి దేశంలోని రాజకీయ పార్టీల నాయకులను, పాత్రికేయులను, ప్రజాసంఘాల నాయకులను జైళ్లలో నిర్బంధించి ఇందిరా గాంధీ దొడ్డిదారిన రెండు సంవత్సరాలు ప్రధానమంత్రిగా కొనసాగారని ఆయన అన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను పలుమార్లు రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అబాసుపాలు చేసింది కాంగ్రెస్ పార్టీనేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అవే పరిస్థితులు నేడు మంచిర్యాల నియోజకవర్గంలో కూడా నెలకొని ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకూల్చివేతలనే ఎజెండాగా పెట్టుకుని మంచిర్యాలలో భారీ సెటిల్మెంట్లు నడుపుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. మంచిర్యాలలో చిరు వ్యాపారులను రోడ్డుపాలు చేసిన ఘనత శాసనసభ్యులకే దక్కుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజ్జుల ముఖేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు దుర్గం అశోక్, కార్పొరేటర్ నాగరాజు, బొట్ల సత్యం, జోగుల శ్రీదేవి, పచ్చ స్వప్న రాణి, కార్పొరేషన్ అధ్యక్షులు అమ్మిరిశెట్టి రాజ్ కుమార్, చక్రవర్తి, బొద్దున మల్లేష్, ఆకుల అశోక్ వర్ధన్, కర్రె లచ్చన్న, నేరేడు కొండ శ్రీనివాస్, కార్పొరేటర్ అభ్యర్థులు, మహిళా మోర్చా నాయకులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ సర్వే ఓటర్ల కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ ప్రారంభించారు



**ఖానాపూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)** ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఓటర్ల సమగ్ర సర్వే ప్రక్రియ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గురువారం కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఎస్ ఐ ఆర్ సర్వే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి చేపడుతున్నటువంటి ఎస్ ఐ ఆర్ 2026 సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వేకు ఇంటికి వస్తున్నటువంటి బి ఎల్ ఓ లకు ప్రజలు సహకరించి వాళ్లు అడిగినవివరాలకు సమాధానం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ కిషన్ బిఎల్వోలు సట్ల రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్టిపిపి లో అధికారుల నల్లబ్యాడ్జీలతో నిరసన



జైపూర్ జూన్ 25 ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర పరిధిలో గురువారం అధికారుల సంఘం ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.అధికారుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండటం పై నిరసన వ్యక్తం చేస్తూ ప్లకార్డులతో తమ ఆవేదనను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి. పంతుల మాట్లాడుతూ, అధికారులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలు గత రెండు సంవత్సరాలుగా యాజమాన్యానికి అనేకసార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కోల్ ఇండియాలో అమలవుతున్న విధంగా సింగరేణి అధికారులకు కూడా పర్ఫామెన్స్ రిలేటెడ్ పే (పి ఆర్ పి ) తో పాటు వేతన పెంపుదల వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను పురస్కరించుకుని,థర్మల్ విద్యుత్ కేంద్రంలోని పరిపాలన భవనం ఎదుట అధికారులు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతుల,సెక్రటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అప్పారావు, శివప్రసాద్, ట్రెజరర్ మోబిన్,ఠాగూర్ మోహన్ సింగ్,కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్, డీజీఎం (జనగామ) శ్రీనివాస్, ఎస్ఈ (సివిల్) రాము, మేనేజర్ (ఫారెస్ట్)చంద్రమణి తదితర సీఎంఓఏఐ సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మందమర్రిలో ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్.



**మందమర్రి, జూన్ 25 (ప్రజాజ్యోతి):** సింగరేణి మందమర్రి ఏరియాకు చెందిన ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం స్థానిక సీఈఆర్ క్లబ్ ఆవరణలో గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు.సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకంగా ఈ ప్రక్రియను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.మొత్తం 109 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 175 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో అర్హత, సీనియారిటీ ఆధారంగా 27 మంది ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించినట్లు వెల్లడించారు.ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను జీఎం జి.ఎల్. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా, డిప్యూటీ పీఎం విజయ్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, పర్సనల్ విభాగం ఓఎస్ రాజలింగు, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) ఆర్. వీణతో పాటు పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొని కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

## ఇంటింటికీ ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం

**ఓటరు జాబితా సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి: సర్పంచ్ కళ్యాణి సతీష్**



**ఆసిఫాబాద్, జూన్ 25 ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా పునాది అని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆసిఫాబాద్ మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ కళ్యాణి పిలుపునిచ్చారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా గ్రామంలో బుధవారం సర్పంచ్ కళ్యాణి, బీఎల్ఓ మంజుల, బీఎల్ఏలు సతీష్, బాలేష్, శ్రీశైలం కలిసి ఇంటింటికీ తిరిగి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్థులను కలిసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై వివరించారు. 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు, వయస్సు, చిరునామా తదితర వివరాల్లో ఉన్న తప్పులను సవరించుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. అలాగే మరణించిన వారి పేర్ల తొలగింపు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి నివాసం మారిన వారి చిరునామా మార్పు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన దరఖాస్తు ఫారాలను గ్రామస్థులకు అందజేసి వాటిని ఎలా నింపాలో వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ కళ్యాణి కోరారు.

# జేబీసీసీఐ 12 (జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ) ను వెంటనే ఏర్పాటు చేయాలి

**కొన్ని కార్మిక సంఘాలు వేతన సవరణ పేరుతో రాజకీయాలు చేయడం కార్మికులకు నష్టం**

**బొగ్గు కుంభకోణం పేరుతో జరుగుతున్నది గోబెల్స్ ప్రచారమే**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎబికేఎస్ఎస్ బిఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్**





**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** 12వ వేతన కమిటీ (జేబీసీసీఐ--12) ను వెంటనే ఏర్పాటు చేసి వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎబికేఎస్ఎస్ --బిఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ డిమాండ్ చేశారు. కొన్ని కార్మిక సంఘాలు వేతన సవరణ పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచారం చేయడం కార్మికులకు నష్టదాయకమని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా అంశాలపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. గురువారం కార్పొరేట్ ఏరియాలోని మెయిన్ వర్క్‌షాప్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎబికేఎస్ఎస్ --బిఎంఎస్) ఆధ్వర్యంలో యూనియన్ పిట్ సెక్రటరీ రాజేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, 12వ వేతన కమిటీ ఏర్పాటు కోసం రాజకీయాలకు అతీతంగా కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా నిరంతర పోరాటం చేస్తున్నది బీఎంఎస్ మాత్రమేనని తెలిపారు. కొన్ని కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను పక్కనబెట్టి, 12వ వేతన సవరణ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కొత్త కార్మిక చట్టాల అమలు ప్రక్రియ, విధివిధానాల రూపకల్పన కారణంగా కొంత సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, దానిని సాకుగా చూపి కోల్ ఇండియా మరియు సింగరేణి యాజమాన్యాలు 12వ వేతన సవరణ ప్రక్రియను ఆలస్యం చేయకూడదని పేర్కొన్నారు. వెంటనే కేంద్ర బొగ్గు మరియు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శికి యాజమాన్యాలు లేఖ రాసి జేబీసీసీఐ--12ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వెంటనే 12వ వేతన సవరణ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి గారు ఈ నెల 05-06-2026న జరిగిన కోల్ ఇండియా అపెక్స్ బోర్డు సమావేశంలో ఇదే అంశాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ విషయంపై ఇతర కార్మిక సంఘాలు కూడా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా అంశాలపై బిఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం అవాస్తవ ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. గోబెల్స్ ప్రచారం ద్వారా కార్మికులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియాలంటే బిఆర్ఎస్ మరియు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలం నుండి సింగరేణిలో జరిగిన నిధుల దుర్వినియోగం, హైగ్రేడ్ బొగ్గును లోగ్రేడ్ బొగ్గుగా మార్చి ప్రమాణాల్లో జరిగిన కుంభకోణాలు, నియామకాలలో జరిగిన అక్రమాలు, అలాగే ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న 12 శాతం ఆరోపణలపై సమగ్ర సీబీఐ విచారణ జరగాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం సంస్థ ఆర్థిక పరిస్థితులపై రూ.53 వేల కోట్ల బకాయిలకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 12వ వేతన కమిటీ ఏర్పాటు కోసం బీఎంఎస్ గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా దశలవారీ ఉద్యమాలు నిర్వహిస్తోందని తెలిపారు. గత 11వ వేతన సవరణలో బీఎంఎస్ నాయకత్వంలో కార్మికులకు 19o1=20 శాతం కనీస వేతన పెరుగుదల సాధించడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో బీఎంఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్మికులు సంఘానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, ల్యాబ్ వెంకటేశ్వర్లు, బి. రామ్ సింగ్, ఎ. ఠాగూర్, రాజేష్, ఇస్సాక్, కోదండరాం, ఇనుపనూరి నాగేశ్వరరావు తదితర నాయకులు మరియు మెయిన్ వర్క్‌షాప్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచిర్యాల 39వ డివిజన్‌లో ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం ప్రారంభం



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమాన్ని 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన పత్రాలను పంపిణీ చేసి, కార్యక్రమం ఉద్దేశ్యం మరియు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసి, అవసరమైన పత్రాలను నింపి స్థానిక బీఎల్ఓలకు అందజేయాలని కార్పొరేటర్ సూచించారు. ఓటర్ల జాబితాలో సరైన వివరాలు నమోదవడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో అవసరమని, ప్రతి ఓటరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్, బీఎల్ఓలు 200 బూత్ నంబర్ స్వరూప, 203 బూత్ నంబర్ వాసవి, 204 బూత్ నంబర్ సుజాత, బీఎల్ఏలు దుస్స తిరుపతి, బైరి ప్రశాంత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల బారిన యువత పడకూడదు

**ఆలవందార్ వేణు మాధవ్, సామాజిక విశ్లేషకులు**

**నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం**




**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** ప్రతి సంవత్సరం జూన్ 26ను అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 1987 డిసెంబర్ 7న ఆమోదించిన తీర్మానం ద్వారా ప్రకటించింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం లేని ప్రపంచ సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో 1988 జూన్ 26 నుంచి ఈ దినాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని, దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అందువల్ల ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం. మత్తు పదార్థాల వ్యాపారులు ఎక్కువగా యువతనే లక్ష్యంగా చేసుకుంటున్నారు. స్నేహితుల ఒత్తిడి, చదువు లేదా ఉద్యోగ ఒత్తిడి, తప్పుడు ఆకర్షణలు, సామాజిక మాధ్యమాల ప్రభావం వంటి కారణాలతో కొందరు యువకులు మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్నారు. మొదట సరదాగా మొదలైన అలవాటు క్రమంగా వ్యసనంగా మారి వారి జీవితాలను నాశనం చేస్తోంది. వ్యసనం కారణంగా ఆరోగ్య సమస్యలు, మానసిక ఆందోళన, చదువులో వెనుకబడటం, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరప్రవర్తన వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. మత్తుకు బానిసైన వ్యక్తిని కేవలం నేరస్థుడిగా కాకుండా చికిత్స మరియు కౌన్సెలింగ్ అవసరమైన బాధితుడిగా కూడా చూడాలి. పునరావాస కేంద్రాలు, మానసిక ఆరోగ్య సేవలు, కుటుంబ సభ్యుల మద్దతు ద్వారా వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనించాలి. పిల్లలతో భయపెట్టే విధంగా కాకుండా స్నేహపూర్వకంగా మాట్లాడాలి. పాఠశాలలు, కళాశాలలు కూడా మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. విద్యార్థులకు కౌన్సెలింగ్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల అవకాశాలు కల్పించాలి. అక్రమ మాదకద్రవ్యాల రవాణాపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో వ్యసన బాధితులకు పునరావాసం కల్పించాలి. సరఫరాదారులపై కఠిన చట్టాలు, బాధితులపై మానవీయ దృక్పథం రెండూ అవసరం. మత్తు లేని సమాజం నిర్మించడం ఒక్కరి బాధ్యత కాదు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యువత, మీడియా, ప్రభుత్వం, ప్రతి పౌరుడు కలిసి పనిచేయాలి. ఒక యువకుడిని మత్తు నుంచి కాపాడటం అంటే ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని, ఒక దేశ భవిష్యత్తును కాపాడటమే అని సామాజిక విశ్లేషకులు ఆలవందార్ వేణు మాధవ్ అభిప్రాయపడ్డారు.

# సింగరేణి కార్మికుల 31 డిమాండ్ల పై హైదరాబాద్‌లో ఏఎల్‌సీ తో సుదీర్ఘ చర్చలు

### సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె అనివార్యము

### ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

### సమావేశం జూలై 10వ తేదీకి వాయిదా



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల న్యాయమైన 31 డిమాండ్ల పరిష్కారం, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాల సాధన తమకు ముఖ్యమని సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె అనివార్యమని, ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు . సింగరేణి కార్మికుల 31 డిమాండ్ కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యాజమాన్యానికి ఇచ్చిన సమ్మె నోటీసుపై గురువారం హైదరాబాద్ లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (ఏఎల్‌సీ) డాక్టర్ శాశ్వతి రథ్ సమక్షంలో సుదీర్ఘ మైన చర్చలు జరిగాయి. సమస్యల పరిష్కారానికి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే సమ్మె తప్పదని ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, ఉద్యోగ భద్రత, సంక్షేమ అంశాల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఈ నెల 8న యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కార్మికుల న్యాయమైన 31 డిమాండ్లపై స్పందించిన ఆర్ఎల్‌సీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కీలక చర్చలు నిర్వహించారు. గురువారం ఉదయం ప్రారంభమైన ఈ సమావేశంలో కార్మికుల సమస్యలు, యాజమాన్య వైఖరి, పెండింగ్ అంశాలు, అమలు కాని ఒప్పందాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్మికుల తరఫున ఏఐటీయూసీ నాయకులు సమస్యల తీవ్రతను, వాటి ప్రభావాన్ని వివరించగా, యాజమాన్యం తన అభిప్రాయాలను వెల్లడించింది. ఇరుపక్షాల వాదనలు విన్న అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డాక్టర్ శాశ్వతి రథ్ సమస్యలపై మరింత చర్చ అవసరమని భావించి, తదుపరి సమావేశాన్ని జూలై 10వ తేదీకి వాయిదా వేశారు. అంతేకాకుండా యాజమాన్యం, గుర్తింపు సంఘం పరస్పర చర్చల ద్వారా కార్మికుల ప్రధాన డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. జూలై 10వ లోపు సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నించాలని, పరిష్కారం కాని పక్షంలో అదే రోజు మళ్లీ చర్చలకు పిలుస్తామని తెలిపారు. అయితే కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వకపోతే సమ్మె తప్పదని ఏఐటీయూసీ నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరింత ఉధృతమైన పోరాటాలకు సిద్ధంగా ఉంటామని నాయకులు తెలిపారు. ఈ చర్చల్లో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి కే. సారయ్య పాల్గొన్నారు. యాజమాన్యం తరఫున ఏజీఎం (పర్సనల్) అజయ్ కుమార్ హాజరయ్యారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి యూత్ కాంగ్రెస్ సహాయం...



**తాండూర్ జూన్ 25( ప్రజాజ్యోతి)** తాండూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో నేడు వివాహం జరుగుతున్నటువంటి పేదింటి ఆడబిడ్డ కి తన వంతు సహాయంగా యూత్ కాంగ్రెస్ తాండూర్ మండల్ అధ్యక్షులు పట్టెం విష్ణు కళ్యాణ్ ఎయిర్ కూలర్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఈసా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి 7వ వార్డ్ సభ్యులు ఎం డి జుబేర్ తాండూర్ టౌన్ ప్రెసిడెంట్ 9వ వార్డ్ సభ్యులు సింగారావ్ శ్రీధర్ నాయకులు సింగారావ్ రఘు పుప్పాల తిరుపతి పెద్దబోయిన రాజేశం తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి అధికారుల డిమాండ్ల సాధన పోరాటం ఉధృతం..

**రెండో రోజు కూడా కొనసాగిన నిరసనలు**

**డిమాండ్లు పరిష్కరించకపోతే నిరాహార దీక్షలు తప్పవు**





**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి అధికారులు తమ డిమాండ్ల సాధన పోరాటం ఉధృతం చేస్తున్నారు. తమ డిమాండ్ల పరిష్కార సాధనలో భాగంగా సింగరేణి అధికారులు చేపట్టిన ఆందోళనలు రెండో రోజు కూడా కొనసాగాయి. ఈ నిరసనలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో అధికారులు గురు వారం సైతం ఉదయం నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. అధికారులు సాయంత్రం జీఎం కార్యాలయ పరిధిలో నిరసన కార్యక్రమన్ని చేపట్టారు. సీఎంఓఏఐ శ్రీరాంపూర్ అధ్యక్షులు లక్కాకుల మహేష్ నాయకత్వంలో శ్రీరాంపూర్ ఏరియా అధికారులు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయ వేదిక ప్రాంగ ణంలో తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. తమ సమస్యలపై యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు. శనివారం వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. అప్పటికీ యాజమాన్యం నుంచి ఎలాంటి స్పందన లేకపోతే తదుపరి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జూన్ 29 నుంచి జూలై 13 వరకు రిలే నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు ప్రకటించారు. అవసరమైతే మరిన్ని పోరాట కార్యక్రమాలకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు లక్కాకుల మహేష్, జనరల్ సెక్రటరీ మల్లయ్య, జాయింట్ సెక్రటరీ భీమన్న, ట్రెజరర్ పద్మతో పాటు శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, కార్యాలయాల అధికారులు, మహిళా అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## కాపీరైట్ చట్టం కేసులో ఇద్దరికి విముక్తి



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలోని సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి (జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్) గౌరవనీయ న్యాయమూర్తి నిరోషా గారు విచారించిన కాపీరైట్ చట్టం--1957కు సంబంధించిన కేసులో నిందితులైన పానుగంటి సంతోష్, కటరియా రాజేష్‌లను నిర్దోషులుగా ప్రకటిస్తూ కేసును కొట్టివేశారు.కేసు నెంబర్ 248 ఆఫ్ 2018గా నమోదైన ఈ వ్యవహారానికి సంబంధించి 2016లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విచారణ అనంతరం పోలీసులు సరైన ఆధారాలను సమర్పించి ఆరోపణల ను నిరూపించడంలో విఫలమయ్యారని న్యాయస్థానం అభిప్రాయ పడ్డారు.ఈ సందర్భంగా కేసులో వాదనలు వినిపించిన న్యాయ వాదులు ఎం. రవీందర్ రావు, కొట్టే నటేశ్వర్, రాజా రమేష్ మాట్లాడుతూ, సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో కోర్టు నిందితులను నిర్దోషులుగా ప్రకటించిందని తెలిపారు. కేసులో న్యాయపరంగా విజయం సాధించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎనిమిది సంవత్సరాల ఈ కేసులో సరియైన ఆధారాలు పోలిసులు రుజువు చేయలేకపోయారని తెలిపారు.

## రికార్డు ఫలితాలతో గురుకుల విద్యార్థినుల సత్తా చాటారు

**మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ**



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను నిరూపిస్తూ రికార్డు స్థాయి ఫలితాలు సాధించారు. బుధవారం విడుదలైన ఫైనల్ ఇయర్ డిగ్రీ పరీక్షల ఫలితాల్లో సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విభాగాలకు చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబ రిచి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ తెలిపారు . కళాశాల మొత్తం 91 శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమని, గ్రామీణ, సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించడం గొప్ప విషయమని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విజయం అనేది ఒక్కరోజు లో వచ్చేది కాదు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారు. మా విద్యార్థినులు సాధించిన ఈ ఫలితాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయి. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించి కుటుంబానికి, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనూష, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ముప్పులో మున్సిపల్ భవనం

**కుంగుతున్న గదులు.. కూలుతున్న పెచ్చులు..!**
**భయాందోళనలో మున్సిపల్ సిబ్బంది**
**ప్రమాద ఘంటికలు మోగిస్తున్న మందమర్రి మున్సిపల్ భవనం**





**మంచిర్యాల ప్రతినిధి జూన్ 25, ప్రజా జ్యోతి:**పట్టణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించే కార్యాలయమే ప్రస్తుతం ప్రమాద అంచున నిలిచింది. ప్రజలకు సేవలు అందించే మందమర్రి మున్సిపల్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుని ఉద్యోగులు, ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. భవనంలోని పలు గదుల నేలలు కుంగిపోవడం, గోడలు, పైకప్పు నుంచి పెచ్చులు ఊడిపడుతుండటంతో సిబ్బంది భయబ్రాంతులకు గురవుతున్నారు. ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు "ఎప్పుడు ఏమి జరుగుతుందో" అనే భయంతోనే విధులు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొంది. భవనం పాతబడిపోవడంతో వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గదుల్లో పైకప్పు నుంచి సిమెంట్ ముక్కలు కూలిపడుతుండటంతో సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాల్సి వస్తోంది. నేల కుంగిపోతుండ టంతో ఆందోళన మున్సిపల్ కార్యాలయంలోని కొన్ని విభాగాల గదుల్లో నేల భాగాలు కుంగిపోవడం ఉద్యోగులను కలవరపెడు తోంది. భవనం బలహీనపడిందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ మరమ్మతులపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఒకవైపు ప్రజలకు సేవలు అందించాల్సిన బాధ్యత, మరోవైపు ప్రాణ భయం మధ్య ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు.

**ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ?**

ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు తమ పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వస్తుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడైనా ప్రమాదం జరిగితే తీవ్ర ప్రాణనష్టం సంభవించే అవ కాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవన పరిస్థితిని పరిశీ లించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**నిర్లక్ష్యమే కారణమా?**

మున్సిపల్ భవనం శిథిలావస్థకు చేరుకున్న విషయం అధికారుల కు, ప్రజాప్రతినిధులకు తెలియకపోవడం అసాధ్యం. అయినప్పటికీ భవన మరమ్మతులు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల విషయంలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమా నాలకు తావిస్తోంది. సిబ్బంది పలుమార్లు సమస్యను ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని తెలుస్తోంది.

**వెంటనే చర్యలు తీసుకోవాలి**

ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు జాగ్రత్త లు తీసుకోవడం మంచిదని ప్రజలు సూచిస్తున్నారు. మున్సిపల్ కా ర్యాలయ భవనానికి సాంకేతిక నిపుణులతో తనిఖీలు నిర్వహించి, అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరుకుంటున్నారు.

**ప్రజా జ్యోతి ప్రశ్నిస్తోంది...**

మున్సిపల్ కార్యాలయ భవనం పరిస్థితిపై అధికారులు స్పందిస్తారా?ఉద్యోగుల ప్రాణ భద్రతకు ఎవరు బాధ్యత వహిస్తారు?ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా?మరమ్మతులకు నిధులు ఎప్పుడు విడుదల చేస్తారు?ప్రజల సేవ కోసం నిర్మించిన కార్యాలయం నేడు ప్రమాదకరంగా మారడం బాధాకరం. ఉద్యోగులు, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

**-- విద్యపై అవగాహనకు పిలుపు**



**జైపూర్ జూన్ 25 ప్రజా జ్యోతిజైపూర్** మండలం ముదిగుంట గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు "గోటు విలేజ్" కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి ఐరిగిరాల మల్లేష్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగానే ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో బడికి వెళ్లని ప్రతి విద్యార్థిని, విద్యార్థిని తప్పనిసరిగా బడికి పంపించాలని పిలుపునిచ్చారు. చదువే మనకు ప్రధాన ఆయుధమని, అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలంటే విద్యే మార్గమని ఆయన స్పష్టం చేశారు.అలాగే జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో జెండా గద్దెను నిర్మించి జెండా ఎగురవేయాలని ఆయన సూచించారు.

**ఈ సందర్భంగా ముదిగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.గ్రామ కమిటీ వివరాలు:**

అధ్యక్షులుగా దాసరి లింగేష్ ఉపాధ్యక్షులుగా లింగంపల్లి రాజు,ప్రధాన కార్యదర్శి, రేగుంట నారాయణప్రచార కార్యదర్శి వేముల అరుణ్ పాండే కోశాధికారి,వేముల బానిష్ కార్యవర్గ సభ్యులు, లింగంపల్లి వంశీ, వేముల బానయ్య, రేగుంట అంజయ్య, రేగుంట లింగయ్య లను అనుకున్నారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ఐరిగిరాల మల్లేష్ మాదిగ, కో-ఇన్చార్జి శంకర్ మాదిగ పాల్గొని పలు సూచనలు చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఉద్యోగుల ప్రమాద బీమా నిర్ణయం ఉద్యోగులకు ఎంతో భరోసాను కల్పిస్తుంది

**మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**ఉద్యోగుల ప్రమాద బీమా శ్రీకారం సభలో పాల్గొన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా నేతలు**






**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగులకు ఎంతో భరోసాను కల్పిస్తుందని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు బ్యాంకుల మధ్య ఉద్యోగుల ప్రమాద బీమా పథకానికి సంబంధించిన ఒప్పంద కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1 కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ప్రమాద బీమా వర్తించే విధంగా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకాగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్, టీఎన్జీవో సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేన్ ముజీబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మరియు బ్యాంకుల మధ్య ఉద్యోగుల ప్రమాద బీమా పథక ఒప్పందం కుదిరింది. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పెన్షనర్లకు కూడా ఈ బీమా వర్తించేలా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా కేవలం శాశ్వత ఉద్యోగులకే కాకుండా కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ ప్రమాద బీమా సౌకర్యం వర్తించేలా నిర్ణయం తీసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, మాజీ జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగులకు ఎంతో భరోసాను కల్పిస్తుందని అన్నారు. శాశ్వత ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా ప్రమాద బీమా పరిధిలోకి తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రభుత్వంలోని అన్ని వర్గాల ఉద్యోగులు, పెన్షనర్లకు భద్రతతో పాటు ఆర్థిక రక్షణ కూడా లభిస్తుందని తెలిపారు. అలాగే ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, టీజీఈజేఏసీ చైర్మన్ , టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజేఏసీ కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేన్ ముజీబ్‌లకు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా పక్షాన శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా జైలులో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



ఆదిలాబాద్ జిల్లా జైలులో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ ర వాణా వ్యతిరేక దినోత్సవం (26) సందర్భంగా గురువారం ఆదిలాబాద్ జిల్లా జైలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జైలు అధికారులు, సిబ్బంది,ఖైదీలు "డ్రగ్స్ రహిత సమాజం కోసం" ప్రతిజ్ఞ చేశారు.

**ప్రతిజ్ఞ లోని ముఖ్యాంశాలు**

మాదక ద్రవ్యాలను సేవించ బోమని, ప్రోత్సహించబోమని తీర్మానం చేశారు.యువత, విద్యార్థులలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయి ంచారు. అక్రమ రవాణా గుర్తిస్తే పోలీస్/ఎక్సైజ్ శాఖకు తెలియజే యాలని పిలుపునిచ్చారు. బాధితుల పునరావాసం, చికిత్సకు సహకరించాలని సంకల్పించారు. డ్రగ్స్‌రహిత తెలంగాణ, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా జైలర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "డ్రగ్స్‌పై పోరాటం కేవలం జైళ్ల శాఖ లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి ఇల్లు, ప్రతి బడి, ప్రతి వీధి భా గస్వామ్యం కావాలని ,తప్పు తెలుసుకుని మార్పు కోసం వేసే ప్రతి అడుగు సమాజానికి స్ఫూర్తి" అని అన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ జైలర్ ప్రకాష్ మరియు జైలు సిబ్బంది, మెడికల్ సిబ్బంది, మినిస్టీ రియల్ స్టాఫ్ అందరూ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు మాక్స్ కేర్ హాస్పిటల్ సహకారం

**పోలీస్ స్టేషన్‌కు 10 భారీకేడ్లు అందజేత**



జైపూర్‌లో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా మాక్స్ కేర్ హాస్పిటల్ వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు 10 భారీకేడ్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడానికి ఈ కేడ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల భద్రతతో పాటు వాహనాల సజావుగా కదలిక కోసం పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.స్థానికంగా ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ కేడ్లను వినియోగించి నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.హాస్పిటల్ యాజమాన్యం చేసిన ఈ సహకారాన్ని పోలీస్ శాఖ అభినందించింది.

## హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గం: దీపక్ ముండే




**ఆసిఫాబాద్, జూన్ 25 ప్రజా జ్యోతి** ఉప సర్పంచ్‌ల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటమే ఏకైక మార్గమని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముండే దీపక్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా దీపక్ ముండే మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, అధికారాలు, సౌకర్యాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచ్‌లు ఐక్యంగా ఉద్యమిస్తేనే తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరుతాయని పేర్కొన్నారు.ఆయన ప్రసంగం సభలో పాల్గొన్న ఉప సర్పంచ్‌లలో ఉత్సాహాన్ని నింపగా, హక్కుల సాధన కోసం మరింత పట్టుదలతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని కలిగించింది. కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా లింగాపూర్ మండలం చోర్‌పల్లి ఉప సర్పంచ్ ఆత్రం నీలకంటేశ్వర్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల హక్కుల కోసం ముండే దీపక్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఉప సర్పంచ్‌ల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి జాడి సంతోష్, నాయకులు దుర్గం భీంరావు, కే. విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ మండలాలు, గ్రామాల ఉప సర్పంచ్‌లు, జిల్లా స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కూరగాయల విత్తనాల పంపిణీ



సారంగపూర్, జూన్ 25,(ప్రజా జ్యోతి) సాయినగర్ తండాలో బుధవారం కూరగాయల విత్తనాల మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉద్యానవన శాఖ అధికారి మౌనిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులకు కూరగాయల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు, రాయితీపై విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారి మౌనిక మాట్లాడుతూ, రైతులు తమ ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను స్వయంగా పండించుకో వాలని సూచించారు. రసాయన రహితంగా ఇంట్లోనే కూరగాయ లు సాగు చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, ఖర్చు కూడా తగ్గుతుందని ఆమె వివరించారు. ప్రభుత్వం అందజే స్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్లె సరిత దేవి సింగ్ రాథోడ్ రవీందర్, రైతులు పాల్గొన్నారు .

## రిమ్స్‌లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా





ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25,( ప్రజా జ్యోతి) ఆదిలాబా ద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు అందు తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, మందుల లభ్యతపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉన్నతాధి కారులు, వైద్యులతో కలిసి విస్తృత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఈఎన్టీ యూరాలజీ విభాగాల పని తీరు, రోగుల సంఖ్య, నిర్వహిస్తున్న చికిత్సలు, శస్త్రచికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక వైద్య పరికరాలు, నిపుణుల సేవలను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులతో వచ్చే వారికి నాణ్యమైన వైద్యం అందించి రిమ్స్‌పై ప్రజల్లో విశ్వాసం పెంచాలని వైద్యులను కోరారు. ఆసుపత్రిలో అత్యవసర మందు లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందుల నిల్వలను ముందు గానే సమకూర్చు కోవాలని, రోగులకు బయట నుంచి మందులు కొనుగోలు చేయా ల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. మందుల పంపిణీ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని రిమ్స్ డైరెక్టర్, ఫార్మసీ అధికారులకు సూ చించారు. ఆసుపత్రిలో పారి శుధ్యం, రోగుల సహాయకు లకు కల్పిస్తున్న వసతులపై అసంతృ ప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, వాటిని తక్షణమే మెరు గుపరచాలని ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సత్వర, నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ సింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం 21 రకాల వ్యాధిగ్రస్తులకు ఉచిత విద్య అమలు చేయాలి

### తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్

మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):దివ్యాంగుల హక్కుల చట్టం--2016 ప్రకారం 21 రకాల వ్యాధిగ్రస్తులకు ఉచిత విద్యను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మరియు విద్యాశాఖ అధికారులను తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ కోరారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దివ్యాంగుల హక్కుల చట్టం (ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం--2016), విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) మరియు సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలోని 21 రకాల వైకల్యాలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న పిల్లలందరికీ ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆరు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్త పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, ప్రత్యేక పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నాణ్యమైన ఉచిత విద్యను అందించాల్సి ఉంటుందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ బాధితులపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరిన ఆయన, ఈ రెండు వ్యాధులు కూడా చట్టం గుర్తించిన 21 రకాల వ్యాధుల జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ప్రతి నెలా రక్తం ఎక్కించుకోవాల్సి రావడం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టంలోని సెక్షన్--3, ఆర్‌పీడబ్ల్యూడీ చట్టంలోని సెక్షన్--31 ప్రకారం బాధిత పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత విద్య అందించాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ జీవోలను పట్టించుకోకుండా ఫీజుల కోసం వేధింపులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఆర్‌పీడబ్ల్యూడీ చట్టంలోని సెక్షన్లు 16, 17, 31 ప్రకారం తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులు, బెంచ్‌మార్క్ వైకల్యాలు కలిగిన పిల్లలకు ఉచిత పుస్తకాలు, విద్యా సామగ్రి, పూర్తి ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్‌టీఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సి) ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో ఎంట్రీ లెవెల్ తరగతుల్లో 25 శాతం సీట్లను ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కేటాయించాలని కోరారు. జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి తలసేమియా, సికిల్ సెల్ బాధితులతో పాటు ఇతర వ్యాధిగ్రస్త పిల్లలకు అడ్మిషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిబంధనలను ఉల్లంఘించి ఫీజులు వసూలు చేసే ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత పిల్లలకు విద్యా హక్కు జీవోలు పూర్తిస్థాయిలో అమలు అయ్యే వరకు తలసేమియా వెల్ఫేర్ సొసైటీ తరఫున పోరాటం కొనసాగిస్తామని కాసర్ల శ్రీనివాస్ హెచ్చరించారు.

# 99 రోజుల కార్యాచరణలో ప్రజల సమస్యల పరిష్కారంపై డాక్యుమెంటేషన్ చేయాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్





మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని, నాలుగు రకాల చెత్త నిర్వహణతో పాటు వ్యర్థాల నుంచి ఉపయోగకర వస్తువుల తయారీకి చర్యలు చేపట్టాలని సూచించారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రతి పొలానికి పంట కుంటలు, ప్రతి గ్రామంలో ఊట కుంటల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించి వారి ఆదాయ వనరులను పెంచుతున్నట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని, విద్యా రంగ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. త్వరలో పింఛన్ల అంశంపై ప్రభుత్వం ప్రజలకు శు భవార్త అందించనున్నట్లు తెలిపారు .జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో ఆరోగ్య, విద్య, వ్యవసాయం, సంక్షేమ రంగాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద అనేక కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 10,305 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, 2,132 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని వివరించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సదస్సు



**సోనాల, జూన్ 25 ( ప్రజాజ్యోతి ):**సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్ల లోపు ఉన్న ప్రతి పిల్లాడికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తు చేశారు. గతంలో పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది పిల్లలు వికలాంగులుగా మారారని, కానీ నిరంతర పోలియో చుక్కల మందు పంపిణీ వల్ల నేడు పోలియో రహితంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేలు పరిశీలించిన దేవీదాస్




**సారంగాపూర్, జూన్ 25,ప్రజా జ్యోతి** మండలంలో సార్ ప్రక్రియ లో భాగంగా ఏనుమరేషన్ ఫారంల పంపిణీ ప్రారంభం కావడం తో సారంగాపూర్, కౌట్ల రెండు గ్రామాలలో నిర్మల్ మండల రాజస్వ అధికారి దేవిదాస్ పరిశీలించడం జరిగింది. ఈ కార్య క్రమములో స్థానిక తహశీల్దార్ బి.విజయ్ కాంత్ రావ్, జి. పి. ఓ వరలక్ష్మి, ప్రవళిక బూత్ లెవెల్ అధికారులులు సహాయ సిబ్బంది పాల్గోన్నరు.

## వర్షకాలంలో అంధకారం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై జనాగ్రహం



**నిర్మల్ , జూన్ 25(ప్రజా జ్యో తి):** లక్ష్మన్ చందా మండ లంలోని ధర్మారం గ్రామంలో ఆకాశం మేఘవృతం కాగానే చాలు గ్రామ ప్రజలకు విద్యుత్ కష్టాలు మొదలవు తాయి. కొద్దిపాటి ఈదురు గాలులు, చిన్నపాటి వర్షానికి గంటల తరబడి కరెంటు సరఫరా నిలిచిపోతున్న విద్యు త్ శాఖ అధికారులు పట్టించు కోవడం లేదు, సాదరణ వర్షా లకు కూడా వైర్లు తెగిపడటం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం స్థానికులు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా కూడా స్పందించకపోవడం విడ్డూరం, క్షేత్రస్థాయిలో ఏఈలు గాని, లైన్మెన్లు గాని, అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు, విద్యుత్ అంతరాయంపై ధర్మారం గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వర్షాల సమయంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు చేసిన రేంజ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

**క్షమాపణ చెప్పకపోతే అటవీ శాఖ కార్యాలయం ముట్టడిస్తాం: బీఆర్ఎస్ నేతల హెచ్చరిక**



**ఆసిఫాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అటవీ శాఖ రేంజ్ అధికారి రామేష్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, మండల అధ్యక్షుడు ఇంతియాజ్ లాల్ మాట్లాడుతూ పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ పోరాడుతున్నారని తెలిపారు.పోడు రైతులకు మద్దతుగా ధర్నాలు నిర్వహించిన ఎమ్మెల్యేపై రాజకీయ వ్యాఖ్యలు చేయడం అధికారికి తగదన్నారు. రేంజ్ అధికారి వెంటనే ఎమ్మెల్యేకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో పోడు రైతులతో కలిసి జిల్లా అటవీ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రాజకీయ వ్యాఖ్యలు చేయడం సరికాదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబ్‌రావు, జాడి రవీందర్, కుంరం శ్యాంరావు, మాజీ సర్పంచ్ మెస్రం నాగోరావు, మడవి నాగోరావు, అమృత్, మాజీ ఉపసర్పంచ్ ఖలీల్, నర్సింగ్, భాస్కర్, శ్రవణ్, ఉమాజీతో పాటు పోడు రైతులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి ఇందిరా సేవలు చిరస్మరణీయం: శ్యామ్ నాయక్





**ఆసిఫాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** లంబాడీ, యానాది, ఎరుకల సామాజిక వర్గాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి స్వర్గీయ ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, అవకాశాలు కల్పించడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ 50 ఏళ్ల స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రారంభమైన బస్సు యాత్రను ప్రతి గ్రామంలో ఘనంగా స్వాగతించి, గిరిజనుల పట్ల కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించాలని శ్యామ్ నాయక్ పిలుపునిచ్చారు.

## సింధు హాస్పిటల్‌లో సింగరేణి హెల్ప్ డెస్క్ ప్రారంభం



**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):**సింగరేణి ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హైటెక్ సిటీలోని సింధు హాస్పిటల్‌లో ప్రత్యేక సింగరేణి హెల్ప్ డెస్క్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి కో-ఆర్డినేటర్ డాక్టర్ బాలకోటయ్య, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సింగరేణి కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగపడే నిర్ణయమని వారు తెలిపారు. సింధు హాస్పిటల్ సీఈఓ డాక్టర్ అంథోనీ లాజర్ బాసిల్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులు, ముఖ్యంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు తమ ఆసుపత్రి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా రోగులకు వేగవంతమైన సేవలు, అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మార్కెటింగ్ అధికారులు సురేష్, నాగ వంశీ, బిల్లింగ్ అధికారులు కృష్ణారెడ్డి, జగదీశ్వరి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆళవందార్ వేణు మాధవ్, బీరయ్య, రఫిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సర్వేను సద్వినియోగం చేసుకోవాలి



**నేరడిగొండ, జూన్ 25 (ప్రజా జ్యోతి ):**మండలంలోని కుమారి గ్రామంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన 'ఎస్ఐఆర్' ఓటర్ల జాబితా సర్వే కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, పీఏసీఎస్ చైర్మన్ మందుల రమేష్ కలిసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఐఆర్ సర్వేను ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నేరుగా ఓటర్ల ఇండ్ల వద్దకే వచ్చి ఓటు సవరణ వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు తమ వివరాలను సరిచూసుకుని, ఫారాలలో నింపి వాటిని బూత్ స్థాయి ఏజెంట్లకు (బీఎల్ఏలకు) అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని, తప్పులు ఉంటే సవరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ మందుల రమేష్, నాయుడు ప్రశాంత్, బీఎల్ఓలు, కారోబార్ రాజు, భూతి పుష్పలత మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు అందరికీ అందాలి

ఇంటింటికీ వెళ్లిన చైర్మన్, వైస్ చైర్మన్



**ఆసిఫాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆ హక్కు అందాలని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ అన్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం దస్నా పూర్, హడుక్కో కాలనీలలో బీఎల్ఏలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించారు. అర్హుల పేర్లు తొలగించ కుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లు చిలువేరు వెంకటేశ్వర్లు, సాలం బిన్ అహ్మద్, బాలకృష్ణ, వార్డు ఆఫీసర్ మానుష, బీఆర్ఎస్ నాయకులు, బీఎల్ఏలు లక్ష్మీ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంది: డీఎస్పీ అశోక్

అనార్పల్లిలో అవగాహన కార్యక్రమం



**కేరమేరి జూన్ 25 ప్రజా జ్యోతి** మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటి జోలికి వెళ్లరాదని ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్ హెచ్చరించారు.అనార్పల్లి గ్రామపంచాయతీలో గురువారం డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అశోక్ మాట్లాడుతూ, నేటి యువతే రేపటి భవిష్యత్తు అని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం అంధకారమవుతుందని తెలిపారు.చదువుపైనే **దృష్టి పెట్టాలి:** విద్యార్థులు మంచి లక్ష్యాలను ఏర్పరుచుకొని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, తల్లిదండ్రుల కలలు నిజం చేయవచ్చని చెప్పారు. చెడు స్నేహాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.
**చట్టరీత్యా నేరం:** మాదకద్రవ్యాల వినియోగం, కొనుగోలు, విక్రయం, రవాణా అన్నీ చట్టరీత్యా తీవ్రమైన నేరమని డీఎస్పీ స్పష్టం చేశారు. అటువంటి కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో, పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు, వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 112 ద్వారా గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ సమాచారం అందించాలని విద్యార్థులకు, గ్రామస్తులకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.
**ఆప్యాయంగా ముచ్చటించి:** అనంతరం డీఎస్పీ అశోక్ విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి చదువులు, లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ శారద, సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో నేటి నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం

**నెలరోజుల పాటు ఇంటింటి సర్వే -- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల**

**క్షేత్రస్థాయిలో అప్రమత్తమైన రాజకీయ పార్టీలు**

**మంచిర్యాల జిల్లాలో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియను పలు ప్రాంతాల్లో ప్రారంభం**




**మంచిర్యాల, 25, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గురువారం నుంచి అధికారికంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాలో కూడా ఎస్ఐఆర్ ప్రక్రియను పలు ప్రాంతాల్లో ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను సరిచూసుకోవడంతో పాటు, కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వే ప్రక్రియ జూలై 24 వరకు నిరంతరాయంగా కొనసాగనుంది. దీనికి సంబంధించి పలు వివరాలు తెలుసుకుందాము .ఈ కార్యక్రమం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎన్నికల అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించనున్నారు. ప్రతిరోజూ తమ బూత్ పరిధిలో కనీసం 50 ఇళ్లను సందర్శిస్తూ ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేసి వివరాలు సేకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3 కోట్ల 38 లక్షల 26 వేల 448 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ చేయనున్నారు. ఇందులో ఇప్పటికే 2 కోట్ల 38 లక్షల 62 వేల 322 మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి అయినట్లు గణాంకా వివరాలు తెలుపుయిన్నాయి . ఇంకా 99 లక్షల 64 వేల 126 మంది ఓటర్ల మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంది. భాషా పరమైన సౌలభ్యాన్ని కూడా అధికారులు కల్పించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని ఓటర్లకు ఆంగ్ల భాషలో ఎన్యూమరేషన్ పత్రాలు అందించనుండగా, మిగతా అన్ని జిల్లాల్లో తెలుగు భాషలో పత్రాలను పంపిణీ చేయనున్నారు. ఓటర్లు తమ ఆధార్ కార్డులోని వివరాలను ఓటరు జాబితాలోని పేరు, ఇతర వివరాలతో సరిపోల్చుకునేందుకు ఈ ప్రక్రియ ఉపయోగపడనుంది. ఒకవేళ పత్రాలు నింపడంలో సందేహాలు ఉన్నా, లేదా ఇంటికి బీఎల్ఓలు రాకపోయినా కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు, సమాచారం నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

**భారీ ఏర్పాట్లను చేసిన టి జి. రాష్ట్ర ఎన్నికల యంత్రాంగం.....**

ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ యంత్రాంగం రంగంలోకి దిగింది. రాష్ట్రంలోని 33 జిల్లాల ఎన్నికల అధికారులు (డీఈఓలు) కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారు. మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ సర్వే నిర్వహించనున్నారు. ముఖ్య గణాంకాలు వివరాల ప్రకారం
రాష్ట్రము లో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో , 35 వేల 985 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు . 3 కోట్ల 38 లక్షల 26 వేల 448 రాష్ట్రంలోని మొత్తం ఓటర్లకు గాను మ్యాపింగ్ పూర్తయిన ఓటర్ల సంఖ్య 2 కోట్ల 38 లక్షల 62 వేల 322. అన్ మ్యాపింగ్ ఓటర్ల సంఖ్యా 99 లక్షల 64 వేల 126. ఇందులో 119 ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్ఓలు) , బీఎల్ఓ పర్యవేక్షకులుగా 3 వేల 596, విధుల్లో ఉన్న బీఎల్ఓలు గా 35 వేల 985 మంది ఉన్నారు .

**ఆన్‌లైన్‌లోనూ సవరణలకు అవకాశం............**

డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఎన్నికల సంఘం, ఓటర్లు ఆన్‌లైన్‌లో కూడా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. బీఎల్ఓలు అందించే పత్రాలతో పాటు, ఓటర్లు నేరుగా ఓటర్ పోర్టల్‌లోకి ప్రవేశించి తమ వివరాలను నమోదు చేయవచ్చు. గతంలో మొబైల్ నంబర్ నమోదు చేసుకున్న వారు లేదా తమ ఎపిక్ కార్డు నంబర్ ద్వారా లాగిన్ అయి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు .

**ఎస్ఐఆర్ షెడ్యూల్ ఇలా.....**

ఎస్ఐఆర్ షెడ్యూల్ వివరాల ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రతి ఇంటింటి సర్వే, ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ జరుగానున్నాది. జూలై 31 న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరిస్తారు. జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు నోటీసులను జారీ చేసి సందేహాలను నివృత్తి చేసి , అక్టోబర్ 1 నాడు తుది ఓటర్ల జాబితా ప్రకటన చేయనున్నట్లు సంబంధిత అధికారులు వివరించారు.

**రంగంలోకి రాజకీయ పార్టీలు.....**

ఎస్ఐఆర్ ప్రారంభం కావడంతో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు కూడా అప్రమత్తమయ్యాయి. తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడం, కొత్త ఓటర్లను చేర్పుకోవడం కోసం బూత్ లెవెల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమిస్తున్నాయి. అధికారులతో సమన్వయంగా పనిచేసేందుకు ఇప్పటివరకు దాదాపు 49 వేల 018 మందిని బీఎల్ఏల వివరాలను రాజకీయ పార్టీలు ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి, స్థానిక ఎన్నికల నమోదు అధికారులకు సమర్పించాయి. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల "ఫ్లాష్ మాబ్" ప్రదర్శన

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వినాయక్ చౌక్‌లో వినూత్న అవగాహన కార్యక్రమం

మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపు

ప్రజలను ఆకట్టుకున్న విద్యార్థుల చైతన్య ప్రదర్శనదఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25,( ప్రజా జ్యోతి)** జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని వినాయ క్ చౌక్ వద్ద డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పాఠశాల విద్యార్థులచే ఫ్లాష్ మాబ్ కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల విని యోగం వల్ల కలిగే దుష్పరి ణామాలు, యువత భవిష్య త్తుపై వాటి ప్రభా వం, కుటుంబాలు, సమాజంపై ఏర్పడే ప్రతికూల పరిస్థితులను విద్యార్థులు తమ నృత్య ప్రదర్శ నల ద్వారా ప్రజలకు ఆకర్షణీ యంగా వివరించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజని ర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. యువత మాద కద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, లక్ష్యాల సాధ నపై దృష్టి సారించాలని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదా ర్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. విద్యార్థులు "డ్రగ్స్‌కు నో చెప్పండి", "జీవితానికి యెస్ చెప్పండి", "గంజాయి రహిత ఆదిలాబాద్ నిర్మిద్దాం" వంటి సందేశాలతో కూడిన ఫ్ల కార్డులను ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ వినూత్న ఫ్లాష్ మాబ్ కార్యక్ర మాన్ని ప్రజలు ఆసక్తిగా వీక్షించి విద్యార్థుల ప్రతిభను అభి నందించారు. డ్రగ్స్ నిర్మూలన పై ప్రజలకు నేరుగా అవగాహ న కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా పట్టణంలోని చావర అకాడమీ పా ఠశాల విద్యార్థులచే ఈ ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మావల ఇన్స్పెక్టర్ బిడి ప్రేమ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మనీష్ కుమార్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# ఆదిలాబాదులో జులై 3న హెచ్ సీఎల్ 'టెక్‌బీ' మెగా జాబ్ మేళా

జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 25, (ప్రజా జ్యోతి)** ఐటీ రంగంలో స్థిరపడాలను కునే జిల్లాలోని ఇంటర్మీడియ ట్ విద్యార్థులకు ఒక సువర్ణా వకాశం లభించింది. ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ 'హెచ్ సీ ఎల్ టెక్నాలజీస్' ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న 'టెక్‌బీ' ప్రోగ్రామ్ కోసం జులై 3వ తేదీ శుక్రవారం ఆదిలాబాద్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించను న్నారనీ జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. గతంలో మన జిల్లాకు చెందిన 40 మందికి పైగా విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ ద్వారా హెచ్‌సీఎల్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారని ఆయన గుర్తుచేశారు. ఇంటర్ అర్హతతోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంతో పాటు ఉన్నత చదువులు చదువుకునే ఈ అద్భు త అవకాశాన్ని అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగ మేళా జులై 3 న శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి ఆదిలాబాద్ లోని పాలిటెక్నిక్ కాలేజ్ రోడ్డు లో ఉన్న టీటీడీసీ (సాంకేతిక శిక్షణ అభివృద్ధి కేంద్రం) భవ నంలో ప్రారంభమవుతుందని, 2025- 2026 మధ్య విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియ ట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ మేళాకు హాజరుకావడాని కి అర్హులు అని ఆయన పేర్కొన్నారు. దీనికి ఎం పీ సీ, ఎం ఈ సీ, సిఈసి, బై పిసి (ఒకేషనల్ కంప్యూటర్స్ లేదా రిటేల్ మేనేజ్మెంట్) గ్రూపుల అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చు అని. ఎం పిసి, ఎం ఈ సి విద్యార్థులకు ఇంటర్‌లో 80 శాతం మార్కులు ఉండ టంతో పాటు, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులో విడిగా 80 శాతం మార్కులు తప్పని సరిగా సాధించి ఉండాలని, సి ఈ సి, ఒకేషనల్ కంప్యూటర్స్, రిటైల్ మేనేజ్‌మెంట్ గ్రూపుల విద్యార్థులు ఇంటర్‌లో ఉత్తమ మా ర్కులు సాధించి ఉండటం అవసరం అన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట పదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంట ర్మీడియట్ మార్కుల జాబితా నకలు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసు కురావాలనీ, వీటితో పాటు ఆన్‌లైన్ పరీక్ష లేదా రిజిస్ట్రే ష న్ ప్రక్రియ కోసం అభ్యర్థులు ఒక ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌ను కూడా వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ నోటిఫికేష న్‌కు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పూర్తి వివరాల కోసం హెచ్‌సీఎల్ ప్రతినిధులను 8074065803 లేదా 9701665424 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన ఆప్రకటనలో వివరించారు.

# ఫాతిమా కాన్వెంట్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణ పై షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ప్రదర్శన తో అవగాహన

డ్రగ్స్ మహమ్మారి ఆరోగ్యంతో పాటు కుటుంబాలను విచ్చినం చేస్తుంది

మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దు సమాచారం ఉంటే వెంటనే 1908 లేదా 112 తెలియజేయండి:

ముఖ్యఅతిథిగా పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉండి బంగారు భవిష్యత్ చేసుకోవాలని విద్యార్థు లకు సూచించిన జిల్లా ఎస్పీ నితికా పంత్:



**జూన్ 25, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం పట్టణంలోని ఫాతిమా హై స్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితికా పంత్, మాట్లాడుతూ విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ అనేవి వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం,దేశ భవిష్యత్తు పై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ పనితీరులో ఇబ్బందులు ఎదురు అవుతాయని అన్నారు. విద్యార్థి దశలో నుండే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. అదేవిధంగా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు లేదా అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినట్లయితే వెంటనే 1908 డ్రగ్స్ కంట్రోల్ హెల్ప్‌లైన్, 112 ఎమర్జెన్సీ నంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై రూపొందించిన షార్ట్ ఫిలిమ్స్‌ను విద్యార్థులకు ప్రదర్శించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వల్ల యువత జీవితాలు ఎలా నాశనమవుతున్నాయో, వాటికి దూరంగా ఉంటేనే విజయవంతమైన భవిష్యత్తు సాధ్యం అవుతుందని అన్నారు. చిత్రాల ద్వారా వివరించారు. అనంతరం నో టు డ్రగ్స్ ఎస్ టూ లైఫ్స్ అని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్లోరీ,పాఠశాల మేనేజర్ మెరిటా, ఉపాధ్యాయులు, సిఐ కుమారస్వామి, ఎస్సై ప్రేమ్ కుమార్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రీ మంత్రాన్ని ఉపాసిస్తే సృష్టికి ప్రతి సృష్టిచేసే శక్తి వస్తుంది

**– శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబీల రామానుజ జియార్ స్వామి.**

**హైద్రాబాద్ :** ఎస్ వి ఎస్ ట్రస్ట్ మరియు శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సంఘం– తెలంగాణ సంయుక్త అధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తి అన్ని జిల్లాలకు 8చెందిన శ్రీ వైష్ణవ వటువులు 50 మందికి " సామూహిక ఉచిత ఉపనయన సంస్కారం" కార్యక్రమం, ఎల్ బి నగర్ లోని ట్రస్ట్ భవనంలో నిర్వహింపబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య – అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారు వటు వులందరికి " బ్రహ్మోప దేశాన్ని" చేశారు. ఈ సందర్భంగా వారు అనుగ్రహ భాషణం చేస్తూ గాయత్రీ మంత్ర) వైశిష్ట్యాన్ని వివరించారు. విశ్వామిత్ర మహర్షి 'గాయత్రీ మంత్రాన్ని ఉపాసించి సృష్టికి ప్రతిప్పష్టి చేశారని ,అంతటి శిక్తిని పొందారని తెల్పారు – వటువులు నిత్యం గాయత్రిని ఉపాసిస్తే అమితమైన శక్తిని పొందుతారన్నారు .ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్లన్న శ్రీ శ్రీ శ్రీ (త్రి)దండి దేవనాథ జీయర్ స్వామి వారు వటువుల నుద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ, ఉత్తమో త్తమజన్మా మానవ జన్మా అని మానవజన్మ పొందిన జీవునికి జరిపే సంస్కారాలలో భాగంగా "ఉపనయన సంస్కారం" ఉత్కృష్టమైనది అని తెలిపారు. ఈ ఉపనయన సంస్కారం ద్వారా వేదాద్యాయనం ప్రారంభము అతుందన్నారు. ఉపసయన సంస్కారం పొందనివాడు భ్రష్టు డౌతారని జన్మ వ్యర్థ మౌతుందన్నారు. గాయత్రి) ఉపాసన ద్వారా లౌకీక విధ్యలలో ఏకాగ్రత, చైతన్యత కల్గుతుందని తద్వారా ఉత్తమ సంస్కారం కలిగినవారుగా సమాజంలో చక్కని జీవితాన్ని గడువుతారని తెలిపారు.అనంతరం సంధ్యా వందనం పుస్తకాన్ని శ్రీ దేవనాథ్ జియార్ స్వామి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ాలూట్రస్ట్ ఛైర్మన్ కే. యాదగిరాచార్యులు జనరల్ సెక్రెటరీ లక్ష్మీనాథా చార్యాలు శ్రీ వైష్ణవ సేవా రాష్ట్ర సనీఘనీ తెలంగాణ, రాష్ట్ర అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి పిచర కృష్ణ , పొడిచేటి రామకృష్ణ – ట్రక్ట్ సభ్యులు" శటగోపాచార్య–మాధవాచార్య – వరదా చార్యులు ,నరేంద్రా చార్యులు సంఘ నాయకులు, యాదగిరిచార్య – శశికిరన్ యాజ్ఞాకులు జగన్నాధాచార్య, దరిపిల్ల లక్ష్మ నాచార్యులు, మరియు మహిళా విభాగాం అధ్యక్షురాలు ప్యారకీ అరుణ– గీత ,హైదరాబాద్ మహానగర కార్యవర్గసభ్యులు, శ్రీనివాసారి. జనార్ధనా చార్య తదితరులు నిర్వహించడంలో పాల్గొన్నారు.వటువులకు సంబందించి బందువులు మిత్రులు 500 పైగా పాల్గొని దిగ్వజమం చేసినారు.వటువులకు దీక్షా వస్త్రాలు ఇతర సంబంధిత సామగ్రిని ఉచితంగా పంపినీ చేయడం పట్ల అందరు అభినందనలు వ్యక్తం చేసారు.

## గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాలి

**సిద్దిపేట :** సిద్దిపేట నియోజకవర్గం లో ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగవంతం కావాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. క్యాంప్ కార్యాలయం లో హౌసింగ్ అధికారులతో మరియు ఎంపీడీఓ లతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్బంగా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు. ఇంకా మంజూరు కానీ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని చెప్పారు పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతం గా పూర్తి చేయాలనీ, పెండింగ్ లో ఉన్న బిల్స్ వెంటనే చెల్లించాలని చెప్పారు.. పారిశుధ్య నిర్వహణ మెరుగు పడాలి:అస్థవ్యస్తంగ గ్రామాల్లో చెత్త సేకరణగ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపించిందని చెత్త సేకరణ లో అస్థవ్యస్తంగా అయ్యాయి అన్నారు ట్రాక్టర్ లకు సర్వీసింగ్ లేక మూలకు పడ్డాయని మండి పడ్డారు. హరితహారం లో బిఆర్ఎస్ ప్రభుత్వం లో గ్రామానికి లక్ష ఇస్తే ఈ ప్రభుత్వం లో 76 వేల మొక్కలు మొత్తం మండలానికి ఇవ్వడం పట్ల అశ్చర్యం కలిగిస్తుందన్నారు.. గ్రామాల్లో గత ప్రభుత్వం లో చెత్త సేకరణ చేసి డంప్ యార్డ్స్ లు ఏర్పాటు చేసామని డంప్ యార్డ్స్ వాడుతున్నార,పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ దమాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు. దీని పై ఎంపీడీఓ లు ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు, గ్రామాల్లో ప్రతి రోజు ఉదయం పంచాయతీ సెక్రెటరీ ట్రాక్టర్ వెంబడి ఉండాలి చెత్త సేకరణ నిర్వహణ చూడలన్నరు, పారిశుధ్య నిర్వహణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే వాన కాలం లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చూడాలని చెప్పారు. ఎంపీడీఓ లో గ్రామల్లో ఆకస్మికంగా వెల్లి పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## సమీకృత మండల కార్యాలయ సముదాయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట :** జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయ సముదాయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయంన్నీ ప్రారంభించిన తర్వాత మొదటి సారి విచ్చేసినం దుకు తహసీల్దార్ నిర్మల మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. భవన సముదాయం లోపల కలియ తిరిగారు. తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, వీసీ హాల్, మీటింగ్ హాల్ గదులను పరిశీలిస్తూ సిబ్బంది అందరూ సౌకర్యంగా పనిచేసుకునే అన్ని సదుపాయాలు మెరుగుపరుచుకోవాలని తగు సూచనలు చేశారు. ఐఓసి మిగత కార్యాలయాలను కేటాయించిన వారు సైతం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో ఎస్ఐర్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, అలాగే భూభారతి పెండింగ్ అప్లికేషన్లో సైతం త్వరగా డిస్పోజల్ చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.జగదేవ్ పూర్ మండల కేంద్రం పరిధిలోని 41 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమణలకు గురికాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి తరచూ మాటర్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రకళ ఈడబ్ల్యుఐడిసి ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ నిర్మల,టిజి ఐఐ సి,ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ పేరిట మోసాలు ముగ్గురు అరెస్టు

**మల్కాజ్ గిరి :** సికింద్రాబాద్.. అల్వాల్ పీఎస్ పరిధిలో రెండు పడక గదుల ఇళ్లను ఇప్పిస్తామంటూ ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసారు. పుష్పలత, విశాల్, మహేందర్ సింగ్ లను అరెస్టు చేశాం. మరో నలుగురి కోసం గాలిస్తున్నామని డీసీపీ శ్రీధర్ వెల్లడించారు. అల్వాల్ లో ఉండే జయరాజ్ ప్రభుత్వ కార్యాలయాలలో పైరవీలు చేస్తూ ఉంటాడు. పుష్పలత గతంలో జి.హెచ్.ఎం.సి లో విధులు నిర్వహించేవారు. జయరాజ్,పుష్పలత కలిసి ప్రజలకు రెండు పడక గదుల ఇళ్ళు ఇస్తామని నమ్మించారు. అదే అదునుగా తీసుకుని అల్వాల్ పరిధిలో పరిచయమున్న వ్యక్తులకు లక్ష రూపాయలకే ఇళ్లు ఇస్తామని నమ్మించారు. దాదాపు 2023 నుండి 99 మంది బాధితులు పోలీసులను ఆశ్రయించారని అయన అన్నారు. పలు దఫాలుగా వీరి నుండి డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించగా వీరికి రెండు పడక గదుల ఇళ్ళు కేటాయించలేదని తేలడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉంటుంది కాబట్టి ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని అయన సూచించారు.

## వృద్ధ దంపతుల భూమిని కబ్జా చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రగిరి వైసీపీ ఇంచార్జ్**

**తిరుపతి :** రాత్రి పట్టాలు రద్దు చేసి, పగలు మరో రిజిస్ట్రేషన్ చూపిస్తున్నారు. చంద్రగిరి ప్రజలు ఎప్పటికప్పుడు తమ పట్టాలు ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలని చంద్రగిరి వైకాపా ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. . ఓ వృద్ధ దంపతులు కొన్న భూమిని, కూటమికి చెందిన మంత్రి అనగాని, ఎమ్మెల్యే నాని కబ్జా చేశారు.. తిరుపతి రూరల్ తహశీల్దార్ జనార్దన్ రాజు ఓ టీడీపీ కార్యకర్త, అశోక్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేయించేలా డాక్యుమెంట్ సృష్టించారు.. ఎమ్మెల్యే నాని కోట్లల్లో అవినీతికి పాల్పడుతూ, వేలకోట్ల ఆస్తులు కాజేస్తున్నారు.. ధర్నాలు చేసే స్థాయికి బాధితులను తోసుకొచ్చారంటే చంద్రగిరిలో అక్రమాలు భారీగా జరుతున్నాయని అర్థం. మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోత్సాహంతోనే కలెక్టర్ బదిలీ కాలేదు. ప్రభుత్వ భూములు మ్యుటేషన్ చేసి, ఎమ్మెల్యే నాని పట్టాలు చేయిస్తున్నారు.. చీఫ్ సెక్రటరీ స్థాయికి వెళ్లాల్సిన కలెక్టర్, ఇలాంటి తప్పులు చేసి భవిష్యత్ పాడు చేసుకోవద్దు. తుడా అప్రూవల్ రావాలంటే 2 నెలలు పడుతుంది... అలాంటిది అవిలాల భూమికి రెండు వారాల్లో ఎలా అప్రూవల్ వచ్చిందని అన్నారు. దీనికి బాధ్యుడు రూరల్ తహసీల్దార్ జనార్ధన్ రాజు. సంతకాలు పెట్టడానికే తహశీల్దార్ జనార్ధన్ రాజును ఇక్కడకు నాని తీసుకొచ్చారు.

## వైద్య చికిత్సల కొరకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలి

**కాగజ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి హైదరాబాద్ కు చెందిన పవర్ మేక్ ఇండస్ట్రీ అందించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ఆసుపత్రి పర్యవేక్షకులతో కలిసి ప్రారంభించిన:**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత:**

**జూన్ 25,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం ఎల్లగౌడ్ తోట పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సల కొరకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధ జలాన్ని అందించా లని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో హైదరాబాద్ కు చెందిన పవర్ మెక్ ఇండస్ట్రీ వారు అందించిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ను ఆసుపత్రి పర్యవేక్షకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని ఆదిశగా ఆసుపత్రి సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. సామాజిక బాధ్యతలలో భాగంగా ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను అందించడం అభినందనీయమని, వాటర్ ప్లాంట్ ప్రతిరోజు పనిచేసేలా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని 11వ వార్డు బాలాజీ నగర్ లో బూత్ స్థాయి అధికారులు పంపిణీ చేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల ప్రక్రియను పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారం అందించి, నింపిన తర్వాత తిరిగి సేకరించి యాప్ లో స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, బూత్స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్పై గ్రామంలో అవగాహన

**బీఎల్ఓ, యువ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం**



**ఆసిఫాబాద్ జూన్ 25 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలం సోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీఎల్ఓ మార్సుకోలా గురుజుబాయి, యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంద్రం సాయి, సునీత, యాదవరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లో తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు తదితర అంశాలపై అవగాహన కల్పించి సంబంధిత దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకత కోసం ప్రజలు సహకరించాలని కోరారు.